క్లుప్తంగా

నేడు నియోజకవర్గస్థాయి పోటీలు

సింహాద్రిపురం : ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్ పోటీలలో గెలుపొందిన జట్లు పులివెందులలో బుధవారం జరిగే నియోజకవర్గస్థాయి పోటీలలో పాల్గొనాలని ఎంపీడీఓ కృష్ణమూర్తి తెలిపారు. ఈ ఆటల పోటీలు పులివెందుల పట్టణంలోని జెఎన్‌టీయూ, ఇండోర్ స్టేడియాలలో ఉంటాయని గెలుపొందిన జట్లు పాల్గొనాలన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్లు జిల్లాస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

216 పనులు గుర్తించాం

కమలాపురం : మండలంలోని 18 పంచాయతీల్లో 216 పనులు గుర్తించామని ఉపాధి హామీ పథకం ఏపీఓ పార్థ సారధి తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ పనులు పూర్తిగా అయిపోవడంతో ఉపాధి పనులు ఊపందుకున్నాయన్నారు. 5053 మందికి జాబ్‌కార్డులు ఉన్నాయన్నారు. పనుల అభ్యర్థనకు దరఖాస్తు చేసుకున్న వారందరికి పనులు కల్పిస్తామన్నారు. రూ.9 కోట్ల మేరకు పనులు చేయాల్సి ఉందని, అయితే రూ.4.5 కోట్ల మేరకు ఇప్పటికే 216 పనులు గుర్తించామన్నారు. 2.99 లక్షల పని దినాలు కల్పించామన్నారు. అయితే 100 రోజుల సమీపంలో 76 మంది ఉన్నారని, వారికి ప్రాధాన్యత ఇచ్చి వారికి 100 రోజు పనిదినాలు పూర్తి చేస్తామన్నారు. ఏప్రిల్ నుంచి కొత్త జాబ్ కార్డులు వస్తాయన్నారు. ప్రతి వ్యక్తికి రూ.272 కూలీ పడే విధంగా కొలతలు ఇస్తామన్నారు. పనికి వచ్చే కూలీలు కనీసం 4 గంటలు పని చేయాల్సి ఉంటుందని, పని ప్రారంభించగానే ఒక ఫొటో అప్‌లోడ్ చేయాలని, తిరిగి నాలుగు గంటల తర్వాత ఫొటో అప్‌లోడ్ చేస్తేనే మస్టర్ పేమెంట్ అవుతుందన్నారు. ఆసక్తి గల వారికి డ్రైల్యాండ్ హార్టికల్చర్‌కు కూడా ప్రాధాన్యత ఇస్తామన్నారు. గడ్డి పెంపకం, షీప్ షెడ్డు తదితర పథకాలు కూడా అందిస్తామని, అయితే వారు సొంత భూమి కలిగి నీటి వసతి కలిగి ఉండాలని ఏపీఓ వివరించారు.

నేడు ఎమ్మెల్యే రాక

చింతకొమ్మదిన్నె : వైఎస్సార్ ఆసరా నాలుగో విడతలో భాగంగా బుధవారం కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డిలు కార్యక్రమానికి హాజరు కానున్నట్లు పీఏ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం మండల కేంద్రంలోని శ్రీ శక్తి కార్యాలయ ఆవరణలో జరుగుతుందన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు


సుభాష్ చంద్రబోస్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పిస్తున్న డైరెక్టర్, తదితరులు

వేంపల్లె : స్థానిక ఇడుపులపాయ ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు డైరెక్టర్ కుమారస్వామి గుప్తా తెలిపారు. మంగళవారం ఆయన జయంతిని పురస్కరించుకుని క్యాంపస్‌లోని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో కలిసి సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు తిరుపతిరెడ్డి, విశ్వనాథరెడ్డి, కో ఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి


డ్రోన్ల వినియోగంపై వివరిస్తున్న అధికారులు

వల్లూరు : ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని ఈవోపీఆర్‌డీ ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని పెద్దపుత్త, తోల్ల గంగనపల్లె గ్రామాలలో మంగళవారం వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను గురించి వివరించారు. అనంతరం పంటలపై మందుల పిచికారిలో డ్రోన్ల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు.

వికసిత భారత సంకల్ప ప్రతిజ్ఞ చేశారు. స్క్రీన్ ద్వారా వివిధ ప్రభుత్వ పథకాలను గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పాలెం సురేష్‌కుమార్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ వెంటే నడుస్తాం

జమ్మలమడుగు : తమ కుటుంబం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే నడుస్తామని మైలవరం మండల మాజీ ఎంపీపీ అల్లె ప్రభావతి తెలిపారు. మంగళవారం ఆమె సాక్షితో ఫోన్‌లో మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీ రాష్ట్రఅధ్యక్షురాలు షర్మిల వెంట పోతానని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. అసత్య ప్రచారాలు ఎవరు నమ్మవద్దు అని ఆమె తెలిపారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత


ఎర్రగుంట్ల : వైద్యులకు సూచనలు ఇస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు


వేముల : రోగులకు సురక్ష కిట్లను అందిస్తున్న మండల ఇన్‌చార్జి, జెడ్పీటీసీ

పెద్దముడియం : ప్రజారోగ్యానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ఇళ్ల వద్దకే వైద్య సేవలు అందిస్తోందని డీఎంహెచ్ఓ శాంతకళ తెలిపారు. మండల పరిధిలోని పెద్దపసుపుల గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. వైద్య నిపుణులు 389 మందికి బీపీ, షుగర్, రక్త పరీక్షలు, ఈసీజీ తదితర ఆరోగ్య వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముక్కు, గొంతు వైద్య నిపుణలు సురేఖ, గైనకాలజిస్ట్ మీనా, పీహెచ్‌సీ వైద్యులు హుస్సేన్, శృతి పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : ప్రభుత్వ పీహెచ్‌సీలలో రోగుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. మంగళవారం పెద్దనపాడు గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష–2 కార్యక్రమాన్ని ఆయన అకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరికి ఏ ఆరోగ్య సమస్యలు లేకుండా చూడాలన్నారు. అనంతరం వైద్యులకు పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాగ్యలక్ష్మి, ఈఓపీఆర్డీ రంతుల్లయ్య, పీహెచ్‌సీ డాక్టర్లు జ్యోత్స్న, ప్రియాంక, పి.మహేశ్, శ్రీవిద్య, వైద్య సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : అందరి ఆరోగ్యమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కోగటం వెంకట బయపురెడ్డిలు తెలిపారు. మండలంలోని భూమయ్యగారిపల్లె గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి నిరుపేదకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆయా సచివాలయాల పరిధిలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులను అందజేస్తారన్నారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులచే అన్ని రకాల వ్యాధులకు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. ప్రజల వద్దకే వైద్య బృందాన్ని తీసుకొచ్చి మన ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇక్కడి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైతే మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులకు తీసుకెళ్లి ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా వైద్యం చేస్తారన్నారు. ఈ శిబిరంలో 325 మంది రోగులకు చికిత్సలు అందించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయరాఘవ రెడ్డి, ఎంపీటీసీ మల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయన, మాజీ ఎంపీటీసీ శ్రీరామిరెడ్డి, సర్పంచ్ కృష్ణయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించడంతోపాటు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలు తెలిపారు. మంగళవారం 8వ గ్రామ సచివాలయంలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ఏర్పాటు చేశారన్నారు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యాధులకు వైద్య చికిత్సలు అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ మల్లికార్జునరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున, ఎంపీటీసీ రహమతుల్లా ఖాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు, షామీర్, బాలరాజు, కదిరుల్లా, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష వరం లాంటిదని సర్పంచ్ రవిశంకర్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఎల్లారెడ్డిపల్లెలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్–ఈ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్యులు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. పేద ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలని వైద్యులను ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించడం పేద ప్రజలకు వరంగా మారిందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతి, ఈఓఆర్‌డీ శారదారెడ్డి, వివిధ విభాగాల వైద్యులు, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


వేంపల్లెలో సురక్ష కిట్లను అందిస్తున్న మండల కన్వీనర్, ఎంపీపీ


కమలాపురం : రోగులకు జగనన్న సురక్ష కిట్లు అందిస్తున్న సర్పంచ్, అధికారులు

పత్ర కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా


వైఎస్ భారతిరెడ్డికి సమస్యలను విన్నవిస్తున్న పత్ర కులస్తులు

పులివెందుల రూరల్ : పత్ర కులస్తుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతిరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎర్రగుడిపల్లెకు చెందిన పత్ర కులస్తులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సారే విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్ భారతిరెడ్డిని కలిసి వారి సమ్యలను విన్నవించారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో పలువురు పత్ర కులస్తులు పాల్గొన్నారు.

800 ఎస్‌హెచ్‌జీలకు వైఎస్సార్ ఆసరా నిధులు

కమలాపురం : మండలంలోని 800 ఎస్‌హెచ్‌జీలకు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా రూ.6.53 కోట్లు నిధులు విడుదలైనట్లు వెలుగు ఏపీఎం అపర్ణదేవి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 800 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ. 6,53,29,000 విడుదలైందన్నారు. ఇది వరుసగా నాలుగవ సారి ఆసరా పథకం ద్వారా నిధులు విడుదలయ్యాయన్నారు. ఈ నెల 30వ తేదీన సమావేశం నిర్వహించి సభ్యుల ఖాతాల్లో నిధులు జమచేస్తామని ఆమె తెలిపారు.

రూ.26వేలు పలికిన టన్ను చీనీ ధరలు


చీనీ కాయల మార్కెట్‌లో వేలం పాటను పరిశీలిస్తున్న మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప

పులివెందుల రూరల్ : పులివెందుల వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న చీనీ కాయల మార్కెట్ మళ్లీ ప్రారంభం కావడంతో రైతులు తమ పండించిన చీనీ కాయలను తీసుకొచ్చి చీనీ కాయల మార్కెట్‌లో వేలం పాట నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం చీనీ కాయల మార్కెట్ టన్ను రూ.26వేలు పలకడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చీనీ కాయల మార్కెట్ సీజన్ కాకపోయినప్పటికి ధర ఆశాజనకంగా ఉండటంతో రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. చీనీ కాయల మార్కెట్‌కు గత రెండు రోజుల నుంచి సుమారు 50 టన్నులకుపైగా చీనీ కాయలు వచ్చాయని మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డిలు తెలిపారు. మంగళవారం వారు చీనీ కాయల మార్కెట్‌లో వేలంపాటను వారు పరిశీలించి మాట్లాడారు. రాబోయే విషయాలన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు తమ పండించిన పంటలకు చీనీ కాయల ధరలు కారణమని.. పులివెందులలో చీనీ కాయల మార్కెట్‌కు తీసుకొచ్చి వేలంపాట నిర్వహించుకోవచ్చునన్నారు. అనంతరం మార్కెట్ కంటే అధికంగా పులివెందుల చీనీ కాయల మార్కెట్‌లో ధరలు ఉన్నాయన్నారు. రైతుల కోసం అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు సెక్రటరీ రత్నరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో తాగునీటి బోరు ఏర్పాటు


తాగునీటి బోరుకు పూజ చేస్తున్న సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు

వేంపల్లె : స్థానిక నాయీ బ్రాహ్మణుల వీధిలో ఉన్న త్యాగరాజు కమ్యూనిటీ హాలులో మంగళవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి నిధులతో తాగునీటి బోరును ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు పూజలు చేసి ప్రారంభించి మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధితో పాటు అందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చొరవ చూపుతోందన్నారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వెంకటరత్నం, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సేవాభావం అలవరుచుకోవాలి


మాట్లాడుతున్న ఎంఈఓ నారాయణరెడ్డి

లింగాల : ప్రతి విద్యార్థి చదువుతోపాటు సేవా భావం అలవరుచుకోవాలని ఎంఈఓ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ సురేంద్రనాథ్‌లు తెలిపారు. మంగళవారం ఇప్పట్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఫుడ్ అండ్ సైన్స్ కళాశాల ఆసోసియేట్ డీన్ ఎం.ఎస్.బేగ్ అధ్యక్షతన కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థుల జాతీయ సేవా పథకం ముగింపు కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పిల్లలను తల్లిదండ్రులు క్రమశిక్షణతో పెంచాలని, మహిళలు ఆర్థికంగా, స్వతంత్ర్యంగా ఎదగాలన్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తమ సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారన్నారు. గత ఏడు రోజులుగా ఈ కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారన్నారు. అరటి పొడి తదితర ఉత్పత్తుల గురించి ఆలోచన చేయాలన్నారు. అనంతరం వలంటీర్లు, గ్రామస్తులచేత యోగా గురువు నాగరాజు యోగాసనాలు చేయించారు. రోజు ఆసనాలు చేయడం ద్వారా మంచి ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసం, చదువుపట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు రాజు, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, పాఠశాల హెడ్మాస్టర్ రమణయ్య, జాతీయ సేవా పథక కార్యక్రమ అధికారులు నజ్మా, డాక్టర్ నివేదిత, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీలో లుకలుకలు

ఎర్రగుంట్ల: జమ్మలమడుగు నియోజకవర్గంలో టీడీపీ వర్గ విబేధాలు తప్పవన్న సంకేతానికి తాజాగా జరిగిన ఒక సంఘటన నిదర్శనంగా నిలుస్తోంది. మంగళవారం యర్రగుంట్ల టీడీపీ కార్యాలయంలో నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. ఇటీవల చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన ఒక నాయకుడు, మండల బాధ్యుడు మరోవైపు ఒకే వేదికపై వేర్వేరుగా కేక్‌లు కట్ చేయడం ఆ పార్టీ శ్రేణులలో అయోమయానికి దారి తీసింది. దీనికి తోడు తొలి నుంచి ఆ పార్టీ కార్యకర్తలుగా ముద్ర వేయించుకున్న వారిని కార్యక్రమానికి పిలవకపోవడంతో వారు కార్యాలయం బయట నుంచి వెనుతిరిగడం మండలంలో చర్చకు దారిసింది.

జాతీయ భద్రతా మాసోత్సవాలపై అవగాహన



ఎన్‌సీసీ, స్కౌట్ వలంటీర్లతో ఎంవీఐ బీవీ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్

పులివెందుల టౌన్ : పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాల (వైఎస్ఆర్ఆర్)లో బుధవారం జాతీయ భద్రతా మాసోత్సవాలపై ఎన్‌సీసీ, స్కౌట్ వలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంవీఐ బీవీ ప్రసాద్ రోడ్డు భద్రతా నియమాలు, పాటించాల్సిన జాగ్రత్త, రాంగ్ డ్రైవింగ్, ట్రాఫిక్ రూల్స్ తదితర వాటిపై అవగాహన కల్పించారు.

నేడు సమావేశం

జమ్మలమడుగు : వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై సమావేశాన్ని ఆర్డీఓ జి.శ్రీనివాసుల అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎన్నికల డిటీ షఫి తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు.

ఘనంగా ఈసీ గంగిరెడ్డి జయంతి వేడుకలు


ఇసీ గంగిరెడ్డి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, వరప్రసాద్


నిరాశ్రయులకు భోజనం వడ్డిస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల : ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి జయంతిని పురస్కరించుకుని పులివెందులలోని పాత ఎమ్మెల్యే ఆఫీస్‌లో మంగళవారం మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి అక్కడున్న వారికి పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే ఈసీ గంగిరెడ్డి జయంతిని పురస్కరించుకుని మెకానిక్ శేఖర్ ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. అలాగే నగరిగుట్ట నిరాశ్రయుల ఆశ్రమంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఈశ్వరయ్య ఏర్పాటు చేసిన కేక్‌ను మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కట్ చేసి అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, జేసీఎస్ ఇన్‌చార్జిలు చంద్రమౌళి, పార్నపల్లె కిశోర్, కౌన్సిలర్లు రాజశేఖరరెడ్డి, లక్ష్మీప్రసన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటసుబ్బయ్య, పద్మనాభరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రవి, సంపత్, కృష్ణమూర్తి, డేనియల్ బాబు, రాజేష్ నాయుడు, తిరుమలేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉంటే సంక్షేమ పథకాలు అందుతాయి


మహిళకు పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : అర్హత ఉంటే చాలు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 4వ వార్డులో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం. హర్షవర్ధన్‌రెడ్డితో కలసి పాల్గొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేవలం జన్మభూమి కమిటీలు ఎంపిక చేసిన వారికి మాత్రమే పథకాలు వచ్చేవన్నారు. తమ ప్రభుత్వంలో కులమత, రాజకీయ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటివద్దకే పథకాలు వస్తున్నాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్య వచ్చినా తాను తప్పక తీరుస్తానని ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు. సుందరయ్య కాలనీలో ఇంటింటికీ వెళ్లి వారికి పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కల్లూరు సునీత, పార్టీ నాయకులు చంద్రఓబుళరెడ్డి, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ పోటీలు

కమలాపురం : స్థానిక సీఎస్ఐ చర్చి మైదానంతో పాటు గురుకుల పాఠశాలలో బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జ్యోతి తెలిపారు. మంగళవారం ఆమె సీఎస్ఐ చర్చి మైదానాన్ని పరిశీలించారు. కమలాపురం నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన కీడ్రాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని, వారికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆమె తెలిపారు. సీఎస్ఐ చర్చి మైదానంలో క్రికెట్, వాలీబాల్, గురుకుల పాఠశాలలో కబడ్డీ, ఖో–ఖో, బ్యాండ్మిటన్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 24, 25, 27, 29 తేదీల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అలాగే ఈ పోటీల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి హాజరు కానున్నారని మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలిపారు.

కమలాపురం నియోజకవర్గ ఓటర్ల వివరాలు

కమలాపురం : నియోజకవర్గంలో 2,00,222 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు విడుదల చేసిన కొత్త ఓటర్ల జాబితా ద్వారా తెలిసింది. ఇందులో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పురుషులకంటే మహిళా ఓటర్లే అత్యధికంగా ఉన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 98037 మంది పురుష ఓటర్లు ఉన్నారు. అలాగే 102151 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ట్రాన్స్‌జెండర్లు 34 మంది ఉన్నారు. కాగా 2019 ఎన్నికల్లో 192941 మంది ఓటర్లు ప్రస్తుతం 200222 మంది ఓటర్లు ఉన్నారు. అంటే 7281 మంది ఈ సారి ఎన్నికలకు కొత్తగా ఓటు నమోదు చేసుకున్నారు.

నియోజకవర్గంలోని ఓటర్ల వివరాలు

మండలం	పురుషులు	మహిళలు	థర్డ్‌జెండర్	మొత్తం
కమలాపురం	19878	21038	17	40933
చెన్నూరు	14573	15716	08	30297
వల్లూరు	10886	11275	01	22162
వీఎన్ పల్లె	12081	12760	01	24842
పెండ్లిమర్రి	17522	17537	03	35062
సీకే దిన్నె	23097	23825	04	46926
మొత్తం	98037	102151	34	200222

మహిళల ఆర్థికాభివృద్ధికే వైఎస్సార్ ఆసరా పథకం

- సొంత ఖాతాల్లోకి జమ కానున్న సొమ్ము
- హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు


ఆసరా పథకంపై చర్చించుకుంటున్న డ్వాక్రా మహిళలు (ఫైల్ ఫొటో)

వేముల : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి మహిళ ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంగా ప్రభుత్వం వైఎస్సార్ ఆసరా పథకాన్ని తీసుకొచ్చింది. మంగళవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా ఉరవకొండలో బటన్ నొక్కి మహిళల ఖాతాల్లోకి సొమ్మును జమ చేశారు. వైఎస్సార్ ఆసరా పథకం మహిళలకు భరోసానిస్తోంది. నాల్గవ విడత వైఎస్సార్ ఆసరా సొమ్ము తమ ఖాతాల్లోకి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జమ చేయడంపట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని డ్వాక్రా సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా సొమ్ము ఎంతో ఊరటనిస్తోంది. అంతేకాక వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం అమలు చేయడంతో వారిలో మనో స్థైర్యాన్ని నింపుతోంది. మహిళలకు అమలు చేస్తున్న పథకాలతో బ్యాంకులలో రుణాలు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. గతంలో ఇలాంటి పథకాలు లేక డ్వాక్రా మహిళలు రుణాలు తీసుకునేందుకు వెనుకాడేవారు. కానీ నేడు ఆ పరిస్థితి లేకపోవడంతో రుణాలు తీసుకుని సకాలంలో చెల్లిస్తూ ప్రభుత్వ పథకాలను పొందుతున్నారు. పులివెందుల నియోజకవర్గంలో 36,430 మంది మహిళలు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా రూ.32.39 కోట్ల మేర లబ్ధి పొందుతున్నారు. గ్రామాల్లోని డ్వాక్రా సంఘంలోని ప్రతి మహిళలకు ఈ పథకం వర్తింపజేయడం ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు ఎంతోగానో ఉపయోగపడుతోంది. మండలాల వారీగా డ్వాక్రా సంఘాల మహిళలు, జమ కానున్న సొమ్ము వివరాలు ఇలా ఉన్నాయి.

మండలం	డ్వాక్రా సంఘాలు	జమ కానున్న సొమ్ము మొత్తం
పులివెందుల	230	రూ.1,97,91,816
వేముల	498	రూ.4,10,83,347
వేంపల్లె	987	రూ.10,06,23,384
సింహాద్రిపురం	524	రూ.5,24,92,136
తొండూరు	403	రూ.3,52,33,641
లింగాల	528	రూ.4,38,06,664
చక్రాయపేట	473	రూ.3,09,31,734
	3643	రూ.32,39,42,732